హైదరాబాద్ వార్త

బోడుప్పల్ సర్కిల్‌లో పర్యటించిన మల్కాజిగిరి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

హైదరాబాద్,మేడిపల్లి, జనవరి24 ప్రభాతవార్త : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి మంగళవారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలో విస్తృతంగా పర్యటిం చారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటి చెత్త సేకరణ నిర్వహణ, స్వచ్ఛ ఆటో వాహనాల ద్వారా చెత్త సేకరణ విధానం,వాటి అవస రాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.డిప్యూటీ కమిషనర్ ఎ. శైలజ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌జాహ్నవి శశాంక్ ని కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ పరిధిలో చెత్త సేకరణ ప్రక్రియ సక్రమంగా జరుగుతోందా, ఎక్కడైనా లోపాలు ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ రహదారుల రెండు వైపులా పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించాలని, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ లను సమర్థవంతంగా తొలగించి,అక్కడ మళ్లీ చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అదనంగా స్వచ్ఛ ఆటో వాహనాల సంఖ్యను పెంచి ఇంటింటి చెత్త సేకరణను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా,స్వచ్ఛ ఆటోలకు మాత్రమే అప్పగించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.బోడుప్పల్ సర్కిల్ పరిధిలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచడం లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఇట్టి పర్యటన లో ఎ ఇ మహేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

బోడుప్పల్ సర్కిల్లో పారిశుద్ధ పనులు పర్యవేక్షిస్తున్న కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, డిసి శైలజ, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

-జిల్లాలో 217 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
-పరీక్ష రాయనున్న 81,898 మంది ఫస్ట్ఇయర్
-93,373మంది సెకండ్ ఇయర్ విద్యార్థులు
-ఉదయం 9గంటల నుంచి 12గంటలవరకు పరీక్ష
-4ఫ్లయింగ్ స్క్వాడ్స్.. 10సిట్టింగ్ స్క్వాడ్స్ బృందాలతో పర్యవేక్షణ
-కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు..సిసికెమేరాలు ఏర్పాటు

హైదరాబాద్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: నగరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు యంత్రాంగం సర్వం సిద్ధమైంది. నేటి నుంచి మార్చి 18వరకు ఈపరీక్షలు కొనసాగనున్నాయి. నేటి నుంచి ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటవరకు పరీక్షలు కొనసాగుతాయి. ఈనేపథ్యంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి. వడ్డెన పరీక్షల ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లను వివరించారు. జంటనగరాల పరిధిలో 1,76, 313మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అందులో ఫస్ట్ఇయర్ విద్యార్థులు 81, 898 మంది.. సెకండ్ ఇయర్ విద్యార్థులు 93, 373మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఇందుకు జంట నగరాల పరిధిలో 217 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ అనుబంధ జూనియర్ కళాశాలల్లో జూనియర్ లెక్చరర్లుగా విధులు నిర్వహిస్తున్న వారికి పరీక్షా కేంద్రానికి ఒకరు చొప్పున 217మంది చీఫ్ సూరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. 217 కేంద్రాలను 29 సెగ్మెంట్లుగా విభజించి 29 పోలీస్ స్టేషనకు అనుసంధానం చేశామని ఆయా పోలిస్ స్టేషన్లలో ప్రశ్నా పత్రాలు డిపాజిట్ చేయడానికి, అనుసంధానం చేయడిన కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు అందించడానికి పరీక్షల నిర్వాహణ సిఎస్‌డివోలకు సత్వర సహాయ సహకారాలు అందించడానికి 45మంది కస్టోడియన్‌లను నియమించడం జరిగిందన్నారు. అలాగే పరీక్షాకేంద్రాలను నిశితంగా పరిశీలించడానికి 4ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించినట్లు తెలిపారు. ఇందులో ఇంటర్‌మీడియట్‌కు సంబంధించిన ఒక సీనియర్ లెక్చరర్, పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచి ఏఎస్ఐ క్యాడర్‌కు తక్కువ కాకుండా ఒక ఆఫీసర్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుంచి డిప్యూటీ తహసీల్దార్ క్యాడర్ అధికారి, అంతేకాకుండా సమస్యాత్మక పరీక్షా కేంద్రాలలో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ఇంటర్మీడియట్ సంబంధించిన 10మంది సీనియర్ లెక్చరర్లను సిట్టింగ్ స్క్వాడ్‌లుగా విధులు నిర్వహించడానికి నియమించినట్లు తెలిపారు. గత సంవత్సరంలాగానే ఈసంవత్సరం కూడా జంట నగరాల్లోని 217 పరీక్షా కేంద్రాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నాంపల్లిలోని ఇంటర్ బోర్డులో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌రూంకు అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే పరీక్షా సామాగ్రిని పరీక్షా కేంద్రాలకు అందజేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కన్వీనర్‌గా ఐదురుర సభ్యులతో కూడి హైపర్ కమిటీ ఈపరీక్ష నిర్వాహణ పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

8.30కే కేంద్రానికి చేరుకోవాలి..

విద్యార్థులు ఆందోళనకు గురికాకుండా మానసికంగా ప్రశాంతంగా ఉండాలని అందుకు పరీక్షా సమాయానికంటే అర్థగంట ముందే అనగా ఉదయం 8.30కే కేంద్రానికి చేరుకోవాలని జిల్లా ఇంటర్మీడిట్ అధికారి డి.వడ్డెన సూచించారు. విద్యార్థులు సరైన ఆహారం తీసుకుని పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూసుకోవాలన్నారు. తమ ఆరోగ్యపరిస్థితి ఇబ్బందికరంగా ఉంటే సిఎస్,డివోలకు తెలియజేయాలని సూచించారు. అలాగే విద్యార్థులు తమ వెంటన హాల్‌టికెట్‌ను తప్పక తీసుకురావాలి వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రాలకు అనుమతించబడవని తెలిపారు.

హెచ్‌సిటీ ఎస్ఆర్‌డిపి,ఎస్ఎన్‌డిపి పనుల్లో వేగం పెంచండి

-జూన్2లోపు ముసారంబాగ్ బ్రిడ్జి, నల్గొండ క్రాస్ రోడ్ ఫ్లైఓవర్ పూర్తి కావాలి
-ఇంజనీరింగ్ అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశం

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, చీఫ్ ఇంజనీర్ సహదేవ్‌రత్నాకర్ తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: నగరంలో ట్రాఫిక్ఇబ్బందులు దూరం చేసేందుకు చేపట్టిన ఎస్ఆర్ డీపీ,హెచ్ - సిటీ పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు మగళవారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని జోన్ లలో చేపడుతున్న ఎస్ఎన్ డీపీ, ఎస్ఆర్‌డిపి హెచ్ - సిటీ ప్రాజెక్టుల పనుల పురోగతిపై జోనల్ కమిషనర్‌లు , ప్రాజెక్ట్స్ ఇంజనీర్‌లు, ప్లానింగ్, ఇరిగేషన్, భూ సేకరణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ అధికారులు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఒక్కో ప్రాజెక్ట్ పురోగతిని కమిషనర్‌కు వివరించారు. క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ప్రతిబంధకాలు, సవాళ్లు, పెండింగ్ పనులు, అందుకు గల కారణాలను తెలిపారు. ఈసందర్భంగా ప్రాజెక్టు పనుల వేగంగా పూర్తికి కమిషనర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రాజెక్ట్‌ల పూర్తికి నిధుల కొరత లేదని యుటిలిటీ షిఫ్టింగ్, పెండింగ్ భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ప్రభుత్వం వద్ద పెండింగ్ ఉంటే తనకు తెలియజేస్తే వెంటనే క్లియర్ చేస్తానని చెప్పారు.ముందుగా ప్రగతిలో ఉన్న ముసారాంబాగ్ హై లెవెల్ బ్రిడ్జి, నల్గొండ ఎక్స్ రోడ్డు ఫ్లై ఓవర్ పనులను మిషన్ మోడ్‌లో చేస్తూ జూన్ 2 వ తేదీ కల్లా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కేబిఆర్ పార్క్ ప్రాజెక్ట్ పనులు వేగంగా జరిగేలా చూడాలన్నారు. పనులు జరిగే ప్రదేశాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పోలీస్ లతో ప్లాన్ చేసుకోవాలని చెప్పారు. జోనల్ కమిషనర్‌లు అనురాగ్ జయంతి, జి. ముకుందా రెడ్డిచీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్,ప్రత్యేక ఉప కలెక్టర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సనత్ నగర్‌లో టీ పొడి కల్తీ చేస్తున్న ముఠా అరెస్ట్

సంజీవరెడ్డి నగర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: సనత్ నగర్ పరిధిలో ఒక ప్రాంగణంపై దాడి నిర్వహించి టీ పొడిని కల్తీ చేస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్న సంఘటన సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కమిషనర్ టాస్క్ ఫోర్స్ (వెస్ట్ జోన్) బృందం సనత్ నగర్ పోలీసులతో కలిసి సనత్ నగర్ పరిధిలో ఒక ప్రాంగణంపై దాడి నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫతేనగర్ చెందిన జగన్నాథ్ బిష్టోయ్ (33) కోకోపీట్ (కొబ్బరి పీచు పొడి), నాణ్యత లేని టీ డస్ట్, టీ గ్రాన్యూల్స్, బెల్లం, సింథటిక్ ఫుడ్ కలర్స్ (సన్‌సెట్ ఎల్లో, టార్ట్రాజైన్ ఆరెంజ్) ఉపయోగించి కల్తీ టీ తయారుచేసి స్థానిక స్టాళ్లకు, ఇతర డీలర్లకు అసలైన టీగా అమ్ముతున్నట్లు తెలిపారు. ఒక కిలో కల్తీ టీకి 450 గ్రాముల నాణ్యత లేని టీ డస్ట్, 500 గ్రాముల నాణ్యత లేని టీ గ్రాన్యూల్స్, 50 గ్రాముల రంగు కలిపిన కోకోపీట్ మిక్స్ చేసి విక్రయిస్తున్నాడని తెలిపారు. నిందితుని నుండి రంగు కలిపిన టీ పొడి 120 కిలోలు, సహజ టీ పొడి 30 కిలోలు, కోకోపీట్ మిశ్రమం 138 కిలోలు, వెయింగ్ మెషిన్ 1, సన్‌సెట్ ఎల్లో కలర్ 800 గ్రాములు, టార్ట్రాజైన్ కలర్ 700 గ్రాములు, డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ 1,హ్యాండిల్స్ 3, బీకర్ 1, బెల్లం బాక్సులు 12 (ఒక్కొక్కటి 500 గ్రాములు), క్యారీ బ్యాగ్ బండిల్స్ 10 కిలోలు స్వాధీనం చేసుకున్నారు. వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. యదేందర్, ఎస్.ఐ డి. రవిరాజ్, బృంద సభ్యులు బంజారాహిల్స్ పోలీస్ సహకారంతో ఈ దాడి విజయవంతంగా నిర్వహించారు. గుర్తింపు పొందిన విక్రేతల వద్దే టీ కొనుగోలు చేయాలని, ఏవైనా అనుమానాలు ఉన్నప్పుడు స్థానిక అధికారులకు ఫిర్యాదు చేయాలని, ఆహార కల్తీకి పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, కమిషనర్ టాస్క్ ఫోర్స్ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఐపిఎస్ ఈ సందర్భంగా తెలియజేశారు.

యూట్యూబర్‌తో ప్రేమ... బ్రేక్‌అప్..

మనస్థాపంతో మహిళా యూట్యూబర్ ఆత్మహత్య

గచ్చిబౌలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఓ విద్యార్థిణి యూట్యూటర్‌గా రాణిస్తూ మరో యూట్యూబర్‌తో ప్రేమలో పడింది. ఇద్దరి మధ్య ఏర్పడిన విభేదాలతో సంవత్సర కాలంగా దూరంగా ఉంటుండగా, ప్రేమ బ్రేక్‌అప్‌తో మనస్థాపానికి గురైన యూట్యూబర్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.



ఆత్మహత్య చేసుకున్న కోమలి(ఫైల్‌ఫోటో)

రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మణికొండ చిత్రపురి కాలనీలో గల ఎల్ఐజీ ప్లాట్ నెంబరు 404 లోని తన మామ ఇంట్లో ఉంటున్న కోమలి బోను(21) మల్లారెడ్డి యూనివర్సిటీలో బిఎస్‌సి చదువుతుంది. కాగా పార్ట్ టైమ్‌గా యూట్యూబ్ వీడియోలు చేస్తూ కోమలి పేరు తెచ్చుకుంది. కాగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ యూట్యూబర్‌గా రాణిస్తున్న అఖిల్‌రెడ్డితో కోమలికి ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఈ క్రమంలో ఇద్దరు ప్రేమించుకోగా, ఇద్దరి మధ్య ఏర్పడిన విభేదాలతో గత సంవత్సర కాలంగా ఇద్దరు బ్రేక్‌అప్ చెప్పుకొని విడిపోయారు. కాగా కోమలి మాత్రం అఖిల్ రెడ్డితో ఏర్పడిన విభేదాలతో మనస్థాపానికి గురై గతంలో ఆత్మహత్యకు యత్నించగా, కుటుంబ సభ్యులు సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడారు. అఖిల్‌ను మర్చిపోలేక పోయిన కోమలి గత రెండు రోజుల క్రితం ఫోన్ చేయగా, ఇద్దరి మధ్య వాగ్వాగం జరిగింది. దీంతో మనాస్థపానికి గురైన కోమలి 23వ తేదీన రాత్రి చిత్రపురి కాలనీలోని తన ఇంట్లో ఎవ్వ రూ లేని సమయంలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చే సుకుంది. సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

కమనీయం.. శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం దివ్యమంగళ హారతుల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామిని పుష్పాలతో, పతాకాలతో అలంకరించిన మహారథాన్ని అధిరోహించి భక్తకోటికి కృపాకటాక్ష దర్శనం ప్రసాదించారు. గోవిందా.. గోవిందా అనే భక్తుల నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తజన బృందాల కోలాటాలు, చెక్కభజనలు, మంగళవాయిద్యాలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. శ్రీవారి రథదర్శనం జన్మజన్మాంతర పాపాలను హరించి భక్తులకు మోక్షసాభాగ్యం ప్రసాదిస్తుందని, రథస్థుడైన మాధవుడి దర్శనం పునర్జన్మ బంధనాలను నివారిస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు.ఈ దివ్య ఉత్సవ శ్రేణిలో భాగంగా రాత్రి 7 గంటలకు స్వామివారు అశ్వవాహనంపై విహరిస్తూ భక్తులకు పుణ్యదర్శనం అనుగ్రహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎల్.ఏ.సీ. ప్రెసిడెంట్ ఏ.వి. రెడ్డి, ఆలయ ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ కుమార్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.



మహోత్సవాల్లో మహారథంపై వెంకటేశ్వరస్వామి

భూ బాధితులందరికి ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

- మీ ప్రతీపైసాకు నేను జవాబుదారిగా ఉంటానన్న ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం మూసీనది పరివాహక ప్రాంతాలలోని కొంత భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరిస్తుందని, ఇక్కడ భూములు, ఇళ్లు కోల్పోయిన బాధిత ప్రజలందరికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. మంగళవారం గండిపేట మండలంకు చెందిన మధుపార్కు రిడ్జ్ అపార్టుమెంట్ నివాసితులతో ఎమ్మెల్యే సమావేశమై వారికి ధైర్యం చెప్పారు. మీరు కోల్పోయే ప్రతీ గజానికి ప్రత్యామ్నాయం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తమ రాజకీయ లబ్దికోసం, మైలేజి పెంచుకునేందుకు మిమ్మల్ని తప్పుదోవ పట్టించే వారి మాటలు నమ్మవద్దని సూచించారు. బిల్డర్ చేసిన తప్పిదాలకు ప్లాట్లు కొన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మీ ఆస్థులకు పూర్తి రక్షణ ఇచ్చేందుకు సర్కారు సిద్ధంగా ఉందన్నారు. బఫర్‌జోన్ పరిధిలో ఉన్న ప్లాట్ల యజమానులకు ప్రభుత్వం రెండు ఆప్షన్లను పరిశీలిస్తుందన్నారు. ఎవరు ఎంత ఎస్ఎఫ్‌టిని కోల్పోతున్నారో అంతే ఎస్ఎఫ్‌టి భూమిలో సురక్షితమైన కమ్యూనిటీలో నిర్మాణం పూర్తయిన ఇళ్లను కేటాయించేందుకు సర్కారు సిద్ధంగా ఉందన్నారు. ఇది వద్దనుకుంటే మార్కెట్ ధరను చెల్లించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రతీ ఒక్క బాధితుడికి న్యాయం చేసేందుకు ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పని చేస్తుందన్నారు. బిల్డర్లు నిబంధనలు అతిక్రమించి, బఫర్‌జోన్లలో అక్రమంగా నిర్మాణాలు చేసి, మీ కష్టార్జితాన్ని ఇబ్బందులలోకి నెట్టడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచిస్తుందని, మీకు నష్టం జరుగకుండా చూస్తుందన్నారు. కొంత మంది మిమ్మల్ని భయపెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని, వారి మాటలు నమ్మి మీ ఆస్థులను తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. మీ ప్రతీ పైసాకు, ప్రతీ ఇటుకకు నేను జవాబుదారిగా ఉంటానని, మీకు న్యాయం జరిగే వరకు మీతో నేనుంటానని ఎమ్మెల్యే బాధిత ప్రజలకు అభయం ఇచ్చారు. భవిష్యత్తులో ఈ వివదాస్పద స్థలాలకు సరైన ధర రాకపోవచ్చని, ప్రభుత్వం ఇచ్చే ప్రత్యామ్నాయాలను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. హైదర్‌గూడలో 28.29.ఎకరాలు, ఉప్పరిపల్లిలో 3.10.ఎకరాలు మొత్తం 10.నుంచి 12. ఎకరాలలో బఫర్‌జోన్‌లో నిర్మించిన భవనాలకు అనుమతులు లేనప్పటికి ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. 44.08ఎకరాలలో హిమాయత్‌సాగర్ కట్ట నుంచి 500.మీటర్లలోపు ఉన్న నిర్మాణాలకు అనుమతి లేదని, వీరికి కూడా సర్కారు నష్టపరిహారం ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, బాధితులందరూ ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సూచించారు.

మధుపార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ వాసులతో సమావేశమైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

-స్కూల్ ఏరియాల్లో సైన్‌బోర్డులు, లైన్ మార్కింగ్ వేయాలి : కలెక్టర్ హరిచందన దాసరి

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందనిజిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) జోయెల్ డేవిస్, జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్ , డిఆర్వో ఈ వెంకటాచారిలతో కలసి పాల్గొన్నారు. జిల్లాలోని రోడ్డు భద్రతపై సంబంధిత అధికారులతో ప్రమాదాల నివారణ పై తీసుకోవాల్సిన అంశాలపై ఆమె సమీక్షించారు. జిల్లాలో గత సంవత్సరం కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై ట్రాఫిక్ పోలీస్ అధికారులు వివరించారు. అధికశాతం ప్రమాదాలు వాహన డ్రైవర్ల నిరక్ష్యం అతి వేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేని ప్రయాణం, మొబైల్ వాడకం వలన జరిగాయని వివరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు భద్రత నివారణలో భాగంగా పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే మౌలిక సదుపాయాలు, బ్లాక్ స్పాట్ల పరిశీలన, స్టాప్ లైన్ మార్కింగ్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, సైన్ బోర్డులు, పాదచారుల భద్రత పై సంబంధిత అధికారులు నివేదికలు అందించాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాద బాధితులకై ప్రవేశపెట్టిన నగదు రహిత చికిత్సపై ఆసుపత్రుల వైద్యులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తదుపరి పాదచారుల భద్రతా సమీక్షిస్తూ అధిక ప్రమాదాలు జరిగే ప్రాంతాలను కేస్ స్టడీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి వాటి ఆధారంగా దిద్దుబాటు చర్యలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా పాఠశాలల ప్రాంతాల్లో సైన్ బోర్డులు, పేడిస్ట్రియన్ క్రాసింగ్, లైన్ మార్కింగ్ స్పష్టంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నగరంలోని వీధిలలో తిరుగుతున్న పశువులకు సురక్షిత షేల్టర్లకు తరలించాలని సూచించారు.రోడ్డు భద్రత ప్రతీ పౌరుడి బాధ్యతని, లైసెన్స్, హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై చర్యలు తప్పక తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.రవాణా శాఖ రీజినల్ మేనేజర్, సుధా పరిమళ మాట్లాడుతూ బస్ స్టాప్ ల దగ్గర పళ్ళ వ్యాపారులు, ఇతర అనధికారికి ఆక్రమణల వలన రద్దీ ఏర్పడుతుందని వ్యక్తం చేసారు. అదేవిధంగా పళ్ళ వ్యాపారులను నియమించిన వెండింగ్ జోన్లకు తరలించాలని కలెక్టర్ ను కోరారు.ఈ సమావేశంలో ఆర్ ఎం.ఆర్‌టిసి సుధా పరిమళ, ఈఈ ఆర్‌అండ్‌బి ఎన్. హెచ్ శ్రావణ్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్టీవోలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్‌డెవిస్ తదితరులు

యువ ఆపదమిత్రుల సేవలు వినియోగించుకుంటాం : హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: ప్రకృతి వైపరీత్యాల సమయంలో యువ ఆపద మిత్రుల సేవలను వినియోగించుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌లో నియామక సమయంలో కూడా వీరికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు తెలిపారు. యువ ఆపద మిత్ర పథకంలో భాగంగా హైడ్రాలో శిక్షణ పూర్తి చేసుకున్న వాలంటీర్లకు మంగళవారం ధ్రువపత్రాలు అందజేసిన అనంతరం రంగనాథ్ మాట్లాడారు. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన 105 మంది యువ వాలంటీర్లు వారం రోజుల పాటు ఫతుల్‌గూడలోని హైడ్రా శిక్షణ పొందారు. ఫిబ్రవరి 18 నుంచి 24 వ తేదీ వరకూ హైడ్రా ఇచ్చే శిక్షణలో ఆపద సమయంలో ప్రజలను ఎలా రక్షించాలనే మెలుకువలన్నీ నేర్చుకున్నారు. స్థానికంగా ఉంటారు.. ప్రమాద సమయంలో రెస్పాండ్ అయ్యే మొట్టమొదటి వ్యక్తులుగా ఓవైపు సేవలందిస్తూనే.. మరోవైపు వివిధ శాఖల నుంచి వచ్చిన సహాయక బృందాలతో కలసి పని చేయాల్సి ఉంటుందన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్నవారు మరో 10 మందిని సిద్ధం చేసి.. మేమున్నామనే భరోసా స్థానికంగా ఉన్న ప్రజలకు ఇవ్వాలని సూచించారు. అలాగే భారీ వర్షాలు, వరదల సమయంలో హైడ్రాతో కలిసి పని చేయడానికి సిద్ధంగా.. అందుబాటులో ఉండాలని సూచించారు. హైడ్రా శిక్షణ జీవితాంతం ఉపయోగపడాలని పర్యావరణ హితమైన నగర నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని.. హైడ్రా ఆ దిశగా పని చేస్తోందని చెప్పారు.ఈ సందర్భంగా హైడ్రా కార్యకలాపాలతో పాటు శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలపై కమిషనర్ ఆరాతీశారు. పార్కులు, చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల పరిరక్షణతో పాటు.. పర్యావరణహితమైన నగర నిర్మాణంలో హైడ్రా తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని చెప్పారు. హైడ్రా అభివృద్ధి చేసిన చెరువులను కూడా పరిశీలించామని చాలా బాగున్నాయన్నారు. విపత్తుల సమయంలో ఎలా అని భయపడేవాళ్లమని.. ఇప్పుడు మేము ప్రజలను కాపాడగలమనే ధైర్యం వచ్చిందన్నారు. ఈసమావేశంలో అడిషనల్ కమిషనర్ ఆర్ సుదర్శన్, హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య, ఆర్ఎఫ్‌వో జయ ప్రకాష్, డీఎఫ్ వో యజ్ఞనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రంగనాథ్ తదితరులు

అమీన్‌పూర్ సర్కిల్‌లో సిఎంసి కమిషనర్ సృజన పర్యటన

-చెరువు సంరక్షణ, పారిశుధ్యంపై అధికారులకు ఆదేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త

సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. సృజన మంగళవారం అమీన్‌పూర్ సర్కిల్‌లో విస్తృత స్థాయి ప

సిఎం సహాయనిధి పేదలకు వరం : కొలన్ హన్మంత్ రెడ్డి

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 280 డివిజన్ జగత్గిరిగుట్ట వాసులు రామోజు లక్ష్మి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించి ఆయన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2లక్షల సీఎం సహాయనిధిని మంజూరి చేయించారు. మంజూరి అయిన పత్రాలను మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లబ్ధిదారు కుటుంబ సభ్యులు అనంత్ చారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, ఎల్లయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాలిన కేబుల్ వైర్ల స్థానంలో కొత్త కేబుల్ వైర్లు

గంధం సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో వైర్లు మార్పు చేస్తున్న దృశ్యం

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

బ్యాంక్ కాలనీలోని ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో రాత్రి సమయంలో కేబుల్ వైర్లు కాలిపోవడంతో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేయగా, వెంటనే కాలనీ ప్రతినిధులు స్పందించారు. బ్యాంక్ కాలనీ ప్రెసిడెంట్ గంధం సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో పాత, దెబ్బతిన్న వైర్లను పూర్తిగా తొలగించి కొత్త కేబుల్ వైర్లు అమర్చించే పనులు చేపట్టారు. సాంకేతిక సిబ్బంది సహకారంతో మరమ్మతు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఒక గంటలోపే పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కాలనీ వాసులు సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నందుకు కాలనీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

నిధులు మంజూరు చేయలని సిఎంను కలిసిన ఎమ్మెల్యే గణేష్

ముఖ్య మంత్రిని కలిసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు నిధుల కోసం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడిని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా నియోజకవర్గంలో మహిళా భవన్, రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, శ్మశాన వాటికలు, బోర్‌వెల్‌ల నిర్మాణం కోసం 20 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్యమంత్రిని కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉంటానని, నిధుల విడుదలకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పారు.

మేదిబావిలో పర్యటించిన మాజీ కార్పొరేటర్ సామల హేమ

డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

మేదిబావి ప్రాంతంలోని శ్రీ సాయి విద్యాలయం సమీపంలో కొనసాగుతున్న సివరేజీ పనులను మాజీ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ పరిశీలించారు. ఇక్కడి నివాసితుల నుంచి పనులు ఆలస్యంగా జరుగుతున్నాయనే ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఆమె అక్కడికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ సామల హేమ సివరేజీ పైప్‌లైన్ వేస్తున్న సమయంలో భూమిలో భారీ బండరాయి ఎదురైనందున పనులు కొంత ఆలస్యమయ్యాయని తెలిపారు. సాంకేతిక ఇబ్బందులు ఎదురైనా పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇందిరా నగర్ రోడ్ నం. 2 ప్రాంతంలోని నాలాలో మట్టి పూడికతీత పనులను చేపట్టినట్లు చెప్పారు. వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఏఈ వేణు, జలమండలి మేనేజర్ కుషాల్ తదితరులు పాల్గొన్నారు.

కళాసిగూడాలో ఘనంగా ప్రింటర్స్‌డే వేడుకలు

ఉచిత మెగా హెల్త్ క్యాంపును ప్రారంభిస్తున్న మహంకాళీ సీఐ రవికుమార్.జలంధర్‌గౌడ్.

బేగంపేట ఫిభ్రవరి 24,ప్రభాతవార్త

ఉచిత వైద్య శిభిరాలను ప్రజలంతా వినియోగించుకోవాలని మహంకాళీ సిఐ రవికుమార్ పిలుపు నిచ్చారు. ప్రింటింగ్ మెషిన్ ఆవిష్కర్త జోహన్నస్ గూటన్‌బర్గ్ జయంతి (ప్రింటర్స్‌డే) వేడుకలను మంగళవారం కళాసీగూడా లో ఘనంగా నిర్వహించారు. మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహంకాళీసీఐ రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జోహన్నస్ గూటన్ బర్గ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పీ ఆర్ ఓ శ్రీలత ఆధ్వర్యంలో యశోద డిడిహెచ్ రెనోవా, డాఅగర్వాల్, క్లౌడ్ డెంటల్‌ల నుండి వైద్య బృందం ఈ శిభిరంలో పాల్గొని పరిక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తాల ఫౌండేషన్ నిర్వహకులు జలంధర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రింటింగ్ మిషిన్ ఆవిష్కర్త జోహన్నస్ గూటన్ బర్గ్ జయంతి సందర్భంగా మక్తాల ఫౌండేషన్ తరుపున హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మక్తాల శేఖర్ గౌడ్, సభ్యులు జే.వి.సూర్య ప్రకాష్, హరికుమార్, శివకుమార్, డి. ప్రకాష్, పూర్ణ చందర్, ఆంజనేయులు, నర్సింహాచారి, వేణుగోపాల్, రాజు, శ్రవణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రూ.300 కోట్ల లావాణి పట్టా భూమిని కాపాడాలి : ఆకుల సతీష్

నిజాంపేట్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

నిజాంపేట్ గ్రామం సర్వే నం. 325/ఏ, బి, సి పరిధిలోని సుమారు 13 ఎకరాల లావణ్య పట్టా ప్రభుత్వ భూమిని రక్షించేందుకు మళ్లీ హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డిని ప్రజాప్రతినిధులు, స్థానికులు కోరారు. దీనిపై వెంటనే స్పందించిన అదనపు కలెక్టర్, ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడేందుకు హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సుమారు రూ.300 కోట్లకు పైగా విలువ చేసే ఈ ప్రభుత్వ భూమి ప్రైవేట్ వ్యక్తుల అధీనంలోకి వెళ్లే ప్రమాదం నెలకొన్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎమ్మార్వోలు ఈ భూమి యాజమాన్య హక్కులు, హెచ్ఎండీఏ అనుమతులపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ కొందరు వ్యక్తులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటిషన్లు దాఖలు చేశారని పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా సంబంధిత రెవెన్యూ అధికారులు సమగ్ర రికార్డులు సమర్పించకపోవడం వల్ల ఇటీవల హైకోర్టు ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు సమాచారం వెలువడిందని తెలిపారు. అదేవి ధంగా, 2020 ఆగస్టులో అప్పటి బాచుపల్లి ఎమ్మార్వో ఈ భూమి ప్రభుత్వానికి చెందినదేనని స్పష్టం చేస్తూ, ఎలాంటి ఎన్‌వోసీలు లేకుండానే అనుమతులు పొందిన ట్లు

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పేర్కొని, భూమిని నిషేధిత జాబితాలో చేర్చాలని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి లేఖ రాసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ భూమిపై నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశమున్నందున వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 13 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించి, పూర్తి ఆధారాలతో హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని కోరారు. అదేవిధంగా ఈ స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం మినీ స్టేడియం లేదా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించాలని సూచించారు. ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు వెళ్లే విధంగా కొందరు ప్రభావశీలులు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు బాధాకరమని, సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, పండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన మూట్ ట్రిబ్యునల్ పోటీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మూట్ ట్రిబ్యునల్ పోటీలు నిర్వహించడం ద్వారా వృత్తి నైపుణ్యాల అభివృద్ధి పెంపొందుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ, ఏపీ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 5వ మూట్ ట్రిబ్యునల్ పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ పోటీలలో పాల్గొన్న యువ ఛార్టర్డ్ అకౌంటెంట్‌లు, న్యాయ న్యాయవాదులు నిజమైన ట్రిబ్యునల్ విచారణలను అనుకరించే విధంగా తమ వాదనలు వినిపించి ప్రదర్శించారు. పోటీల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ఇన్కమ్ టాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్ జోన్ ఉపాధ్యక్షుడు డి.మన్మోహన్, ఐటిఏటి మాజీ అకౌంట్ మెంబర్ బి.రామకోటయ్యలు మాట్లాడుతూ యువ ఛార్టర్డ్ అకౌంటెంట్‌లు, న్యాయవాదులు పెరుగుతున్న పోటీ, సంక్లిష్టతలో విజయం సాధించడానికి మూట్ కోర్టు పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు సీఏ చంద్రశేఖర్ వేముల మాట్లాడుతూ ఈ ట్రిబ్యునల్ మూట్ కోర్ట్ నిర్వహించడం వెనుక ఉద్దేశ్యం పన్ను చట్టం యొక్క ప్రత్యేక రంగంలో చర్చలను ప్రోత్సహించడం, నిరంతరం అభివృద్ధి చెందుతున్న పన్నుల రంగంలో యువ ఛార్టర్డ్ అకౌంటెంట్‌లు, న్యాయ న్యాయవాదుల ఆసక్తిని పెంపొందించడం కోసం అన్నారు. అసోసియేషన్ సలహాదారు సీఏ రామ్‌దేవ్ భుటాడా మాట్లాడుతూ ప్రకాశవంతమైన

మూట్ ట్రిబ్యునల్ పోటీల కార్యక్రమంలో పాల్గొన్న ఇన్కమ్ టాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్ జోన్ ఉపాధ్యక్షుడు మన్మోహన్, ఐటిఏటి మాజీ అకౌంట్ మెంబర్ బి.రామకోటయ్య తదితరులు

మరియు అత్యంత చురుకైన యువ ఛార్టర్డ్ అకౌంటెంట్‌లు, న్యాయ న్యాయవాదులు ఒకచోట చేర్చడానికి, సంక్లిష్టమైన పన్ను చట్ట సమస్యలను విశ్లేషించడానికి, లోతైన న్యాయ పరిశోధనలను నిర్వహించడానికి తెలంగాణ ఏపీ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ప్రతి ఏటా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ ఛైర్మన్ సీఏ అమృత్ కుమార్ కోట, కన్వీనర్ సీఏ పంకజ్ సంచేటి, కోకన్వీనర్స్ సీఏ లీలా కృష్ణ మోహన్ కోట, సీఏ ప్రవల్లిక వేముల, ఆసోసియేషన్ కార్యదర్శి సీఏ ఆశిష్ జోషి గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు సీఏ పి.వి. నారాయణరావు , సీఏ ప్రకాష్ చోక్దా, సీఏ శైలేంద్ర శర్మ , సీఏ హితేష్ జైన్ (ఇమిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్), సీఏ రమణ రెడ్డి, సీఏ అజయ్ వాల్వే , సీఏ ఎస్.బి. కబ్రా, సీఏ సతీష్ మైలవరపు , సీఏ బొజ్జ మధుసూదన్, అడ్వొకేట్ సోమేశ్వర్ నెమ్మాని తదితరులు పాల్గొన్నారు.

మాలలకు జరిగిన అన్యాయాలపై అసెంబ్లీలో చర్చించాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మాలలకు జరిగిన అన్యాయాలను సవరించడానికి రోస్టర్ విధానంపై చర్చించాలని ది నేషనల్ అంబద్కర్ సేన జాతీయ అధ్యక్షుడు మన్నె శ్రీధర్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నేషనల్ అంబేద్కర్ సేన అధ్యర్యంలో ఆనేక మంది కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా చేసిన ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు ముఖ్యంగా విద్యా, ఉద్యోగ రంగాలలో తీరని అన్యాయం జరగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోస్టర్ విధానాన్ని 22 నుంచి 16 వరకు మార్చాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు ఆమోదం పొందకుండానే రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వం వర్గీకరణ చేసి మాలలకు అన్యాయం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన మాలలు నిలబడి గెలపిస్తే, బిజెపికే ఓట్లు వేయాలని దందోరా నాయకుడు మంద కృష్ణమాదిగ ప్రచారం చేస్తే

ధర్నాలో మాట్లాడుతున్న మన్నె శ్రీధర్

మాదిగలకు అనుకూలంగా సిఎం వర్గీకరణ చేసి మాలలకు తీరని అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణపై చర్చించి రోస్టర్ పాయింట్‌లను సవరించి మాలలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడి ఖాయమని హెచ్చరించారు. ఈ ధర్నాలో అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు తాలుకా రాజేష్, నాయకులు కళ్యాణ్, ప్రవీణ్, భానుప్రకాష్, ప్రభాకర్, కె.కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

డిఫెన్సివ్ డ్రైవింగ్ ఎంతో సురక్షితమైంది : ట్రాఫిక్-2 డిసిపి కాజల్ సింగ్

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్తః

డిఫెన్సివ్ డ్రైవింగ్ చురుకైన, సురక్షితమైన డ్రైవింగ్ వ్యూహమని, పాఠశాలలకు సంబంధించిన వాహన డ్రైవర్లు తప్పనిసరిగా ఈ విధానాన్ని అలవర్చుకోవాలని ట్రాఫిక్-2 డీసీపీ కాజల్ సింగ్ సూచించారు. అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ రెండో దశలో భాగంగా మంగళవారం జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగం రవీందర్, బేగంటపే టిటిఐ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్‌ల ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్, భారతీయ విద్యా భవనన్స్ పబ్లిక్ స్కూల్‌లకు చెందిన వాహన డ్రైవర్లు, హెల్పర్లకు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా విచ్చేసిన డీసీపీ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు, సురక్షితమైన ప్రయాణం పాఠశాల వాహనాల డ్రైవర్ల చేతితోలనే ఉంటాయన్నారు. అందుకే డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు అప్రమత్తతతో ఉండాలని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయవద్దని, మద్యం సేవించి ఎట్టి పరిస్తితుల్లో వాహనాలు నడపరాదని అన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ అనేది ప్రమాదాలను ముందుగానే ఊహించడం, అప్రమత్తంగా ఉండటం, వాహనం చుట్టూ ఉన్న స్థలాన్ని గమనించడం ద్వారా ప్రమాదాలను చురుకుగా నిరోధించడానికి ఉపయోగపడుతుందన్నారు. ట్రాఫిక్ అదనపు

వాహన డ్రైవర్లు, సహాయకులతో డీసీపీ కాజల్ సింగ్, అదనపు డీసీపీ వేణుగోపాల్‌రెడ్డి, ఏసీపీ కట్టా హరిప్రసాద్ తదితరులు.

డీసీపీ-2 సి. వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అందరూ తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని, ఎడమ వైపు నుంచి ఎప్పుడు ఓవర్‌టేక్ చేయవద్దని సూచించారు. ముందుండే వాహనానికి వంద మీటర్ల దూరం పాటించాలని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. జూబ్లీహిల్స్ జోన్ ఏసీపీ కట్టా హరిప్రసాద్ మాట్లాడుతూ విధుల్లోనే కాకుండా వ్యక్తిగత జీవితంలోనూ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. డ్రైవర్ల అప్రమత్తతతోనే ప్రమాదాలు నివారించడం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో బంజారాహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సునీల్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ డైరక్టర్ యం. వరలక్ష్మి, రవాణా ఇంఛార్జి ఎస్.ఎం.కృష్ణ, టిటిఐ సిబ్బంది సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల లలిత గీతాలతో శ్రోతలు తన్మయం

చిక్కడపల్లి ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) : ఎడారిలో దాహం వేసిన బాటసారికి దొరికిన మంచినీటి కుంటలా.. రోజంతా భానుడి భగభగలతో అలసిపోయిన జీవికి సాయంత్రం వీచే చల్లని పిల్లగాలిలా.. మంగళవారం స్వరకర్త కలగా కృష్ణ మోహన్, మోహన్ మెలోడీస్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయ గానసభ్ వేదిక సంగీత ప్రియుల ఒత్తిడిని దూరం చేస్తూ ఆహ్లాదాన్ని పంచింది. నిత్యం సప్త స్వరాలతో ప్రతిధ్వనించే ఈ ప్రాంగణంలో, మోహన్ మెలోడీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆ నోటా.. ఆ నోటా సంగీత విభావరి శ్రోతలను తన్మయత్వంలో ముంచెత్తింది. అమరగాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు ఆలపించిన ఆణిముత్యాల్లాంటి లలిత గీతాలను నేటి తరం గాయనీ గాయకులు అంతే శ్రావ్యంగా వినిపించి రసజ్ఞులను ముగ్ధులను చేశారు. విఖ్యాత గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు ఆలపించిన అజరామరమైన లలిత గీతాలను ప్రముఖ గాయనీ గాయకులు చంద్ర తేజ, మిత్రా, శారదా రెడ్డి, కన్నారావు, అమృత వల్లి తదితరులు ఘంటసాల ప్రైవేట్ గీతాలను తమ గళంతో పునఃసృష్టి చేసి సభను రసమయం చేశారు. ఈ సందర్భంగా వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు మాట్లాడుతూ ఘంటసాలతో తమ సంస్థకు ఉన్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ హోలేటి పార్వతీశం

త్యాగరాయగానసభలో స్వరకర్త కలగా కృష్ణ మోహన్ స్వరసారథ్యంలో గానం చేస్తున్న గాయనీగాయకులు

ప్రసంగిస్తూ ఘంటసాల పాడిన క్లిష్టమైన పాటలను ఎంపిక చేసుకుని కలగా కృష్ణమోహన్ చేసిన ఈ ప్రయోగం సాహసోపేతమైనదన్నారు. భారత దేశంలో గొప్పవారి చరిత్రను భద్రపరుచుకునే సంప్రదాయం తక్కువ, కానీ ఘంటసాల కేవలం గాయకుడే కాదు, స్వాతంత్ర్య సమరయోధుడిగా జైలు శిక్ష అనుభవించిన దేశభక్తుడు, గొప్ప వాగ్గేయకారుడుఖిఖి అని కొనియాడారు. కలగా కృష్ణమోహన్ పర్యవేక్షణలో జరిగిన ఈ సంగీత విభావరికి కళాకారులు, సంగీత అభిమానులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం బన్సీలాల్ పేట డివిజన్ లో పర్యటించి రూ.68 లక్షల రూపాయల వ్యయంతో 3 ప్రాంతాలలో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ముందుగా ఆల్పాతా హోటల్ వద్ద 20.50 లక్షల రూపాయల వ్యయంతో, న్యూ బోయిగూడలోని టీంబర్ డిపో లైన్ లో 31 లక్షల వ్యయంతో, కల్లు కాంపౌండ్ వద్ద 16.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆయా ప్రాంతాలలో స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీ ప్రాంతంలో నిర్మిస్తున్న రోడ్డు పనులు నాణ్యతగా, సక్రమంగా జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని స్థానిక ప్రజలకు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలలో మెయిన్ రోడ్, ఇంటర్నల్ రోడ్లు అనే తేడా లేకుండా అన్ని రహదారులను అభివృద్ధి చేస్తూ వస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జలమండలి అధికారి వినోద్, జీహెచ్ఎంసీ ఏఈ చంద్రశేఖర్, పద్మారావు నగర్ బిఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

ఏసూరి మహేష్, అంబులెన్స్ సురేష్, మహేందర్ గౌడ్, ప్రేమ్, సుధాకర్ రెడ్డి, వెంకటరమణ, శ్రీకాంత్ రెడ్డి, కొత్తూరు వెంకట్, గజ్జెల శ్రీనివాస్, ముక్కా శ్రీనివాస్, అబ్బాస్, రంజిత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ నేతకు పరామర్శ...

బన్సీలాల్ పేటకు చెందిన మైనార్టీ నాయకుడు ఫహీంను మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం పరామర్శించారు. ఫహీం భార్య ఇటీవల ఆకస్మిక మృతి చెందగా, ఈరోజు బన్సీలాల్ పేట దీ క్లాస్ లోని వారి నివాసానికి వెళ్ళి ఫహీం, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ కుర్మ హేమలత, పలువురు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఉద్యోగులతోపాటు జర్నలిస్టులకు కూడా క్యాష్‌లెస్ హెల్త్‌కార్డులు ఇవ్వాలి : అల్లం నారాయణ

హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డు అమలు చేయాలని మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూ డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో జర్నలిస్టులు పోరాడి సాధించుకున్న హెల్త్ కార్డును, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం టీయూ డబ్ల్యూ జే ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం హయంలో జర్నలిస్టులకు ఇచ్చిన క్యాష్ లెస్ హెల్త్ కార్డు వల్ల జర్నలిస్టులకు కోట్లాది రూపాయల వైద్య సహాయం అందిందని ఆయన గుర్తు చేశారు. అదే కార్డు ఇప్పటి వరకు నిమ్స్ వంటి హాస్పిటల్స్ లో చెల్లుతుందని అన్నారు. నిన్న కేబినెట్ మీటింగ్ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనలో ఉద్యోగులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డు స్కీమ్ లో జర్నలిస్టుల విషయం లేక పోవడం అత్యంత బాధాకరం అని అన్నారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు గత ప్రభుత్వం కంటే మెరుగైన విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారని, కానీ

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న అల్లం నారాయణ, మారుతీసాగర్, యోగానంద్, బాబూరావు తదితరులు

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయిపోయినా జర్నలిస్టులకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని ఆయన అన్నారు. కొత్తగా ఏమీ ఇవ్వకపోగా, ఉన్న అక్రెడిటేషన్ కార్డులలో కోత విధించడం, ఉన్న హెల్త్ కార్డును కూడా తీసివేయడం అత్యంత శోచనీయం అని అన్నారు. అసలు మీ దృష్టిలో జర్నలిస్టులు ఉన్నట్టా...? లేనట్టా....? అని అల్లం నారాయణ ఈ ప్రభుత్వాన్ని నిలదీశారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగా ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మారుత

ట్రాఫిక్ నిబంధనలు పాటించటం ద్వారానే రోడ్డు ప్రమాదాల నివారణ : ట్రాఫిక్ సీఐ వెంకట్‌రెడ్డి

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న గాంధీనగర్ ట్రాఫిక్ సీఐ వెంకటరెడ్డి

ముషీరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించటం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని గాంధీనగర్ ట్రాఫిక్ సీఐ వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవటం ద్వారా, ప్రాణాలను కాపాడుకోవచ్చునని సూచించారు. ఓవర్‌టేక్ చేసే సమయంలో ఎడమవైపు కాకుండా కుడివైపు నుంచి మాత్రమే ముందుకు సాగాలని, ట్రాఫిక్ సంకేతాలను గౌరవిస్తూ, అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పెంటగౌడ్, కానిస్టేబుల్స్ మురళీకృష్ణ, శివకుమార్, మహ్మద్ వాసిమ తదితరులు పాల్గొన్నారు.

కోఠి మహిళా కళాశాల వద్ద పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గన్‌ఫౌండ్రి,ఫిబ్రవరి 24ప్రభాతవార్త: పెరుగుతున్న జనాభా అనుగుణంగా కోఠి మహిళా కళాశాలవద్ద పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని మేఘా హైదరాబాద్ డెవలమ్మెంట్ ఫోరమ్స్, ఇసామియాబజార్ వెల్ఫేర్ కమిటి కన్వీనర్ బద్దం సతీష్‌గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు గోల్కొండ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ముకుందరెడ్డిని కలిసి వినతి పత్రం అందచేశారు.కోఠి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటి వద్ద పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయడం ద్వారా పాదాచారులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు .బేగంబజార్ డివిజన్‌లోని ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫోరం కమిటి ప్రతినిధులు దిలిప్ ఘనాటే, చేతనే కుమార్,రాధాకృష్ణ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

మెరుగైన వైద్యానికి ఎల్ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: కార్పోరేట్ ఆసుపత్రుల కంటే దీటుగా రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బాలంరాయి అన్నా నగర్ ప్రాంతానికి చెందిన వి.ఎల్లయ్య భార్య బాలమ్మ అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చేరడంతో అత్యవసర ఆపరేషన్ కోసం మంజూరైన 2.50 ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని మంగళవారం ఆమె కుమారుడు పరమేశ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజల మృత్యువాత పడకుండా కార్పోరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు సిఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రౌతు రాజయ్య, బాల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరీ బాయి సేవలు మరువలేనివి : మాజీ మంత్రి గీతారెడ్డి

ఈశ్వరీబాయికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గీతారెడ్డి తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: దళితుల అభ్యున్నతికి, మహిళల సంక్షేమం కోసం ఈశ్వరీబాయి చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని మాజీ మంత్రి డాక్టర్ జె.గీతారెడ్డి తెలిపారు. మంగళవారం మారేడ్‌పల్లి సెయింట్ జాన్స్ రోడ్డులోని ఈశ్వరీబాయి విగ్రహం వద్ద నిర్వహించిన 35వ వర్ధంతి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ ప్రజలకు ఆమె చేసిన సేవలను కొనియాడారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా వ్యవస్తాపకురాలుగా పని చేసి రెండు పర్యాయాల పాటు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా విధులు నిర్వహించి మహిళల హక్కుల సాధనకు తెలంగాణ ఏర్పాటుకు ఎనలేని పోరాటం చేసి జైలు శిక్షను కూడా అనుభవించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ నర్సింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాంచంద్రారెడ్డి, నర్సింగ్ సూపర్ స్పెషల్టీ అడ్మినిస్ట్రేటర్ మేఘనారెడ్డి, దళిత సంఘాల నేతలు చెన్నయ్య, దేవత్తు, దయానంద్ రావ్,ధర్మేందర్, దుర్గాప్రసాద్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అవసరాలను తీర్చటంలో తాము ఎప్పుడూ ముందుంటాం - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

గాయిత్రినగర్ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు వినతి పత్రం సమర్పిస్తున్న సంక్షేమ సంఘం నాయకులు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందని మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం గాయిత్రినగర్ కాలనీలో సమస్యలపై సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం సమర్పించారు. కాలనీలోని 60 ఫీట్ల రోడ్డులో యూజేడీ లైన్, సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలని ఆదేవిధంగా సెంట్రల్ పార్క్‌లో మెట్లతో పాటు వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి వెంకటరమణాచారి, వైస్ చైర్మన్ కాశీనాథ చారి, జితేందర్, లింగాల అయలయ్య తదితరులు పాల్గొన్నారు.

ద్విముఖ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఉద్రిక్తత

- ఆలయంలో పాక్షికంగా విగ్రహ ధ్వంసం
- ఆందోళనకు దిగిన నేతలు, బస్తీవాసులు

దుండగులు ధ్వంసం చేసిన ద్విముఖ ఆంజనేయ స్వామి దేవాలయం

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : చాంద్రాయణగుట్ట బార్కాస్ బాలాపూర్‌రోడ్డులోని శ్రీ ద్విముఖ ఆంజనేయస్వామి దేవాలయం తాళాలు పగుల గొట్టి గర్భగుడిలోని స్వామి విగ్రహాన్ని పాక్షికంగా ధ్వంసం చేయటం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. విషయం తెలుసుకున్న బిజెపి నేతలు, బస్తీవాసులు ఆలయం వద్ద ఆందోళనకు దిగారు. అగంతకులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వివివరాలలోకి వెళితే మంగళవారం ఉదయం బార్కాస్ బాలాపూర్ రోడ్డులో గల శ్రీ ద్విముఖ ఆంజనేయస్వామి దేవాలయానికి వచ్చిన కొందరు భక్తులు గర్భగుడి తాళాలు పగుల గొట్టి, లోపల స్వామి విగ్రహం పాక్షికంగా ధ్వంసమై అక్కడి వస్తువులు చిందరవందరగా ఉండటం గమనించారు. వెంటనే స్థానికులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న బిజెపి భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు నిరంజన్ యాదవ్, మహేశ్వరం ఇంచార్జ్ శ్రీరాములు యాదవ్, మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర, న్యాయవాది కరుణా సాగర్, స్థానిక నేతలు జె.నవీన్ యాదవ్, డి.నాగరాజ్, పాల్వాయి సాయికిరణ్, సాయికుమార్, బస్తీవాసులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని ఆందోళనకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వం రోహింగ్యాలను పెంచి పోషించటం, శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలమైందని నేతలు ఆరోపించారు. రాజేంద్రనగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్, చాంద్రాయణగుట్ట ఏసీపీ సుధాకర్, ఇన్‌స్పెక్టర్ గోపి బలగాలతో అక్కడికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పి వారిని శాంతింప జేశారు. అనంతరం జెసీబీ సహాయంతో ఆలయం చుట్టూ, దారిలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి చదును చేశారు. స్వామికి తిరిగి సింధూరం పూసి ప్రత్యేక పూజలు చేశారు. స్థానికంగా గల సీసీ కెమెరాలను శోధించి త్వరలో నింధితులను పట్టుకొని శిక్షిస్తామని పోలీసులు హామి ఇచ్చారు.

పారిశుధ్య నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టాలి : జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

పారిశుధ్యంపై అధికారులతో సమీక్షిస్తున్న జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టికి సారించాలని జిహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి ఆవిభాగం అధికారులను ఆదేశించారు.స్వచ్ఛ ఆటో టిప్పర్ల పనితీరు మెరుగు పడేలా చర్యలు చెపట్టాలని సూచించారు. చాంద్రాయణగుట్ట నర్కి పూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో మంగళవారం మలక్‌పేట్, ముసారాంబాగ్ సర్కిళ్ల పారిశుద్ధ్య విభాగం నిర్వహణ, పనితీరుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ ఆటో టిప్పర్ల పనితీరు, పెండింగ్ ఈయంబలు, ఖాళీ ప్రదేశాలలో గల చెత్త తరలింపు, సానిటరీ జవాన్లు, ఎస్ ఎఫ్ఏల పనితీరుపై అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన స్వచ్ఛ ఆటోటిప్పర్ వాహనాలతో ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించాలన్నారు. పారిశుద్ధ్య సమస్యలపై వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి వాటిని పరిష్కరించాలన్నారు. ఆటో టిప్పర్ల పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ, డంపింగ్ స్టేషన్ల పనితీరును ఎప్పటికప్పుడు మెరుగు పరచుకోవాలన్నారు. అధికారులు తమ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ పారిశుద్ధ్య సమస్యలపై ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మలక్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఇంకేషఫ్ అలీ, ఎస్‌డబ్ల్యూఎం డీఈ నవీన్ కుమార్, ఏఈ శరత్, సానిటరీ సూపర్వైజర్లు, జవాన్లు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

భగవంతున్ని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి : ఎంపి ఈటల రాజేందర్

మారేడ్‌పల్లి అంజనేయ స్వామి ఆలయ పునర్ నిర్మాణ వేడుకల్లో పూజలు చేస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్ తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: భగవంతున్ని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. మోండా డివిజన్ వెస్ట్ మారేడ్‌పల్లి డబుల్‌బెడ్‌రూమ్ కాలనీలో 200 సంవత్సరాల చరిత్ర కలిగిన అంజనేయ స్వామి ఆలయ పునర్ నిర్మాణ నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానసిక ప్రశాంతకు దేవుళ్లను పూజించాలన్నారు. ధర్మ పరిరక్షణ కోసం మానవ సంబందాలను పరిదృష్టి చేయడం కోసం ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ తాజా మాజీ కార్పోరేటర్ కొంతం దీపిక, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్, బిజెపి, ఓబీసీ విభాగం కన్వీనర్ పిట్ల నాగేశ్ ముదిరాజ్, బిజెపి నాయకులు మోహన్ సింగ్,చిన్న వీరయ్య,బాలనర్సింహ్మ, గోనె సత్య నారాయణ తదితరులు శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి సిఎం కృషి అభినందనీయం : బండి రమేష్

క్రీడాకారులను అభినందిస్తున్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల క్రీడాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. గతవారం గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సీఎం కప్పు కరాటే పోటీల్లో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన ఇద్దరు గోల్డ్ మెడల్ ఒకరు బ్రాంజ్ మెడల్ సాధించారు. అండర్ 17 విభాగంలో మహమ్మద్ జుబేర్ 55 కిలోలు , 18 ప్లస్ విభాగంలో సిహెచ్. సంజయ్ 60 కేజీలు గోల్డ్ మోడల్స్ 18 ప్లస్ విభాగంలో బిహెచ్.నమ్రత 61 కేజీ లో బ్రాంచ్ మెడల్ సాధించారు. విజేతలైన వారు మంగళవారం బండి రమేష్‌ని హేమ దుర్గా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో కరాటే మహిళల ఆత్మ రక్షణతో పాటు పురుషులకు స్వీయ రక్షణలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచి కబాడీ కరాటేతో పాటు ఇతర ఆటలు ఆడటం ద్వారా మానసిక శారీరక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగ ఉంటుందన్నారు. విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం నగదు బహుమతి సైతం అందజేసిందని అన్నా రు. విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చిన స్థానికుడు అబ్దుల్ బాకీ నీ రమేష్ ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య, లక్షి ్మ పాల్గొన్నారు.

అనాధ స్థితిలో వృద్ధుడు...

ఆశ్రయం కల్పించిన బిఆర్ఎస్ నేత బొట్టు విష్ణు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

కూకట్‌పల్లి పాత శివాలయం వద్ద కొద్ది రోజులుగా రోడ్డుపై అనాధ స్థితిలో నివసిస్తున్న వృద్ధుడి పరిస్థితి స్థానికులను కలిచివేసింది. ఈ విషయం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి సహాయక చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నియోజకవర్గ ఎస్సీ విభాగ అధ్యక్షులు, కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొట్టు విష్ణు ఆ వృద్ధుడిని శివనంద రీహాబిలిటేషన్ హోమ్‌కు తరలించారు. అక్కడ వృద్ధుడికి అవసరమైన చికిత్స చేయించి సంరక్షణ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మానవతా దృక్పథాన్ని ప్రశంసిస్తూ అవసరమైన వారికి అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.

వాటర్‌వర్క్స్ జంగమ్మెట్ సర్కిల్ డిజిఎంగా రమేష్ గౌడ్ బాధ్యతలు

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : జలమండలి రాజేంద్రనగర్ జోన్, జంగమ్మెట్ సర్కిల్ నూతన డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం)గా ఎన్.వి.రమేష్ గౌడ్ మంగళవారం అలియాబాద్ జలమండలి కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. వాటర్‌వర్క్స్ రీఆర్గనైజేషన్‌లో భాగంగా డివిజన్, సబ్ డివిజన్ల స్థానంలో జీహెచ్ఎంసి తరహాలో జోన్లు, సర్కిళ్లను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో పాత డీజీఎంలను బదిలీ చేసి వారి స్థానంలో కొత్తవారిని నియమించారు. ఇందులో భాగంగా రమేష్ గౌడ్ జంగమ్మెట్ సర్కిల్ డీజీఎంగా లాంఛనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆ సర్కిల్ ఉద్యోగులు నూతన డీజీఎం రమేష్‌ను శాలువ, పూలదండలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు గ్యాదరి బాల సర్వేశ్వర్‌రావు, మహ్మద్ అన్వర్, సత్యనారాయణ, బాబురావు తదితరులున్నారు.

పంచాయతీరాజ్ డిప్యూటీ సిఈఓ శ్రీనివాసరావుకు అభినందనల వెల్లువ

శ్రీనివాసరావును అభినందిస్తున్న దృశ్యం

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు పంచాయతీరాజ్ శాఖలో డిప్యూటీ సి.ఇ.ఓ గా పదోన్నది పొందిన సందర్భంగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.బి.కృష్ణయాదవ్, తెలంగాణ ప్రొహిబిషన్, ఎక్సైజ్ గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.లక్ష్మణ్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఓ ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్, సహ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డా.రామారావు పాల్గొని అభినందనలు తెలియజేశారు. అహర్నిశలు ఉద్యోగుల సమస్యలపై పోరాడుతున్న శ్రీనివాసరావుకు మరిన్ని పదోన్నతులు తీసుకొని భవిష్యత్తులో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని దేవి థియేటర్ తాత్కాలికంగా క్లోజ్ -మారుతున్న సింగిల్ స్క్రీన్‌ల ముఖచిత్రం

చిక్కడపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : భాగ్యనగరంలోని సినీ ప్రేమికులకు, ముఖ్యంగా మాస్ ప్రేక్షకులకు అడ్డాగా నిలిచే ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని మరో ఐకానిక్ సింగిల్ స్క్రీన్ థియేటర్ తాత్కాలికంగా మూతపడింది. దశాబ్దాల చరిత్ర కలిగిన దేవీ 70ఎంఎం థియేటర్ పునర్నిర్మాణ (రినోవేషన్) పనుల కారణంగా మూసివేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది.ఈ మేరకు థియేటర్ ప్రధాన ద్వారం వద్ద ఒక బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. ప్రేక్షకులకు మరింత మెరుగైన అనుభూతిని అందించేందుకుగాను, థియేటర్‌ను అత్యంత ఆధునిక వసతులతో తీర్చిదిద్దుతున్నట్లు యాజమాన్యం అందులో పేర్కొంది. దేవీ థియేటర్ కూడా కొత్త రూపు సంతరించుకుని మళ్లీ ఎప్పుడు ప్రారంభమవుతుందా అని సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

భారతీయ సంస్కృతికి అద్దంపట్టిన శ్రీమద్రామాయణ కల్పవృక్షం : డా. కె.వి.రమణాచారి

శ్రీరామచంద్రమూర్తిని అమృతోత్సవ పురస్కారంతో సత్కరిస్తున్న రమణాచారి, ఫణీంద్ర, ఓలేటి, గౌరీశంకర్, విజయకుమార్, వసుంధర తదితర అతిథులు

నాంపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : నవ్యసాహితీసమితి అమృతోత్సవాలను పురస్కరించుకుని సంస్థకు శుభాకాంక్షలు తెలుపుతూ వాల్మీకి మహర్షి భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా వేలసంవత్సరాలైనా నిలిచిపోయి మనస్సుల్లో నిలబడేలా ఆచార్యయోగ్య గొప్పదనాన్ని అందించిన శ్రీమద్రామాయణ కల్పవృక్షం–విశ్వనాథ రసస్పర్శ అంశంపై ఆధ్యాత్మిక శాస్త్రవేత్త వల్లూరి శ్రీరామచంద్రమూర్తి ప్రవచించడం ఆనందదాయకమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు. విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్ కొడుకుగా తనతండ్రి వేమరాజు నరసింహారావును తలచుకోవడమే కాకుండా వారి మంచిపనులు గుర్తుంచుకునేలా, గుర్తుచేసేలా, గుర్తుపెట్టుకునేలా సమాజానికి తెలుపుతూ అమృతోత్సవాలను ఘనంగా నిర్వహించడం గొప్పవిషయమన్నారు. ప్రతీ కొడుకు తండ్రిపట్ల చూపించాల్సిన బాధ్యత, గౌరవ మర్యాదలని, ప్రతీతండ్రి ఆనందించేరీతిలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంటే ఉంటే ప్రతీకొడుకు విజయకుమార్‌లా ఉండండి, ప్రతీతండ్రి కొడుకులను అలాపెంచడడని రమణాచారి హితబోధకావించారు. ఈ అమృతోత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. 1952లో స్థాపింపబడిన ప్రముఖ సాహితీ సంస్థ నవ్య సాహితీ సమితి 75ఏళ్ల అమృతోత్సవాలు రెండు సంవత్సరాలపాటు ఘనంగా నిర్వహించుకుంటున్న శుభసందర్భంగా సమితి అధ్యక్షుడు ఆచార్య డి.ఫణీంద్ర సభాధ్యక్షతన జరిగిన ప్రథమ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి గౌరవ అతిథులు డా. ఓలేటి పార్వతీశం, డా. టి.గౌరీశంకర్, జి.వసుంధర, కె.సాగర్‌రావు, సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, ఉపాధ్యక్షురాలు డా. యు.కుసుమకుమారి, కార్యదర్శి ఆర్.ఎన్.సుధారాణి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి అమృతోత్సవ ప్రథమ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. నవ్య సాహితీ సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలోని డా. రావిచెట్టు రంగారావు సభావేదికలో మంగళవారం రాత్రి 2026, 2027 రెండు సంవత్సరాలపాటు ప్రతీనెలా ఒక ప్రత్యేక ప్రసంగాల కార్యక్రమ నిర్వహణలో భాగంగా ఈనాటి అంశం శ్రీమద్రామాయణ కల్పవృక్షం–విశ్వనాథ రసస్పర్శపై ప్రముఖ సాహితీవేత్త, ఆధ్యాత్మిక శాస్త్రవేత్త వల్లూరి శ్రీరామచంద్రమూర్తి ప్రసంగించారు. ముందుగా శ్రీరామచంద్రమూర్తిని ఘనంగా సత్కరించి ముఖ్యఅతిథి డా. కె.వి.రమణచారి తదితర అతిథుల చేతుల మీదుగా ప్రథమ అమృతోత్సవ పురస్కారాన్ని అందజేశారు.

రక్తికట్టించిన చిన్నారుల శాస్త్రీయనృత్యాల భారతీయ నాట్యవైభవం

: కళాకారులతో కలిసి తెలంగాణ వరల్డ్ రికార్డు అందుకున్న రమ్య, రమణాచారి, వైష్ణవిశ్రీ, నాట్యగురువులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : ప్రముఖ కల్చరల్, సోషల్ యాక్టివిటీస్ ఆర్గనైజేషన్ శ్రీ రాగరమ్య సంస్థ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో చిన్నారుల శాస్త్రీయ నృత్యాల భారతీయ నాట్య వైభవం ఎంతగానో రక్తికట్టించింది. తెలంగాణ వరల్డ్ రికార్డులో నమోదు కోసం ప్రతిష్టాత్మకంగా భారతీయ నాట్య వైభవం పేరిట నిర్వహించిన ప్రముఖ నాట్యగురువులు పి.సురేష్‌కృష్ణ, చందన లక్ష్మీపద్మ జారాణి, కె.వి.పూర్ణిమ రామకృష్ణల మొత్తం 108మంది చిన్నారి కళాకారుల 3గంటల నిర్విరామ సంప్రదాయ నృత్య ప్రదర్శనలు విజయవంతమై తెలంగాణ వరల్డ్ రికార్డులో నమోదు చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా చిన్నారి కళాకారులు ముందుగా సంప్రదాయనృత్యం పుష్పాంజలితో ప్రారంభించి మహాగణపతిం మనసాస్మరామి; శాంతాకారం భుజగశయనం; పలుకే బంగారమాయనా; జయజయహే మహిషాసురమర్థిని; వేడుకుందామ వెంకటగిరి వేంకటేశ్వరుడిని; కొండల్లోనెలకొన్న కోనేటిరాయలవారు; ఆరనీయకుమా ఈదీపం కార్తీకదీపం; బ్రహ్మొక్కటే పరబ్రహ్మొక్కటే; అదిగోఅల్లదిగో శ్రీహరివాసమూ; రామా కోదండరామా; హిమగిరితనయే; ఓం శ్రీగణపతినేమః–సురసురగణపతిం; నందనమాడేను నటరాజు; దశావతారాలు తదితర పలు సంప్రదాయ, భక్తిరస కీర్తనలను ప్రదర్శించి తన్మయుల్ని చేశారు. ఈమేరకు భారత్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షుడు, తెలంగాణ వరల్డ్ రికార్డ్స్ జాతీయ కోఆర్డినేటర్ కదిరి వెంకట రమణారావు ప్రదర్శనలను ఆసాంతం క్షుణ్ణంగా తిలకించి తెలంగాణ వరల్డ్ రికార్డ్స్‌లో భారతీయ నాట్యవైభవంను నమోదుచేసి సదరు నమోదు పత్రాన్ని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు రమ్యను ఘనంగా సత్కరించి నాట్య గురువులు సురేష్‌కృష్ణ, లక్ష్మీపద్మజ, పూర్ణిమ, దైవజ్ఞశర్మ తదితరులతో కలిసి అందజేసి శుభాభినందనలు తెలిపారు. అనంతరం సంప్రదాయ నృత్యప్రదర్శనల్లో పాల్గొన్న 108 మంది చిన్నారులకు జ్ఞాపికలు, ప్రశంసా, ధృవీకరణ సర్టిఫికెట్లను అందజేసి శుభాశీస్సులందజేశారు.

ద్విచక్రవాహనదారుల ప్రాణాలను కాపాడేందుకే హెల్మెట్ బ్యాంకు

బేగంపేట ఫిబ్రవరి 24,ప్రభాతవార్త

ద్విచక్రవాహనదారులకు హెల్మెట్‌లు అందిస్తున్న మల్కాజ్‌గిరి ట్రాఫిక్ 1డిసిపి రాహుల్‌రెడ్డి,అడిషినల్ డిసిపి లక్ష్మి,ఎసిపి శంకరరాజు తదితరులు.

ద్విచక్రవాహన దారుల ప్రాణాలను కాపాడేందుకే హెల్మెట్ బ్యాంకును ప్రారంభిస్తున్నామని,ఈ బ్యాంకు ద్వారా హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు తాత్కాలికంగా హెల్మెట్‌ను అందిస్తామని అన్నారు.మంగళవారం బేగంపేట లో రోడ్డు బద్ర

సిఎం సహాయనిధితో పేదలకు మేలు : ఎమ్మెల్యే అహ్మద్ బలాల

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్ఓసిని లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

మలక్ పేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు ఎంతో మేలు చేకూరుస్తోందని మలక్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మలక్ పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ1.5 లక్షల ఎల్ఓసి పత్రాన్ని ఎమ్మెల్యే అహ్మద్ బలాల లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లభ్యం అవుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తున్నమని తెలిపారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ చేయూత

నేరేడ్ మెట్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :
మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఒంటరి తల్లి లేదా తండ్రి ఆధారంగా ఉన్న విద్యార్థులకు శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆర్థిక సహాయం అందించింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. అసోసియేషన్ ప్రతినిధి సాయికిరణ్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ప్రతికూల పరిస్థితులు విజయానికి అడ్డంకులు కాదని, లక్ష్యసాధనకు పట్టుదలే మూలమని వివరించి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. జేపీ మోర్గాన్ ప్రతినిధి రాజేశ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాల పెంపు దిశగా అవసరమైన కంప్యూటర్ కోర్సుల్లో తమ సంస్థ తరపున ఉచిత శిక్షణ అందించనున్నట్లు ప్రకటించారు. ఈ శిక్షణ విద్యార్థుల భవిష్యత్‌కు దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో చైతన్య రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రాజు మాట్లాడుతూ దాతల ఆదరణ అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మెరుగైన ఫలితాలు సాధించి, సహకరించిన వారి నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. తమ విద్యకు అండగా నిలిచి ఆర్థిక సాయం అందించిన అసోసియేషన్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఓపెన్ డ్రైనేజీ కాలువల పరిశీలన

తుర్కయంజాల్ ఫిబ్రవరి24,ప్రభాతవార్త
ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ కమ్మగూడ లోని వివిధ కాలనీలలో ఉన్నటువంటి ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థ వల్ల చుట్టుప్రక్కల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని మస్కతి వెనకాల ఉన్నటువంటి చుట్టుపక్కల కాలనీవాసులు ఓపెన్ డ్రైనేజీ దుర్వాసనకు దోమలు, ఈగలు, పందుల వల్ల మలేరియా డెంగ్యూ విషజ్వరం, బోదకాలు, ఇలాంటివి సమస్యలు రావడం వల్ల ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. సత్యనారాయణ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఓపెన్ డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. అనంతరం డిప్యూటీ కమిషన్ మాట్లాడుతూ అతి త్వరలోనే అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య , సుల్తాన్, యోగేంద్ర, బాయ్ ముత్క శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడడం వల్లన పర్యావరణానికి తీవ్రమైన నష్టం
శానిటేషన్ ఇనిస్పెక్టర్ వనిత

తుర్కయంజాల్ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త
ఆధిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ అంబెడ్కర్ చౌరస్తా శ్రీరామ్ నగర్ కాలిని లో జై విష్ణు ట్రేడర్స్ నుండి పనేండు వందల పది కిలోల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను శానిటేషన్ ఇనిస్పెక్టర్ వనిత స్వాదినం చేసుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగులను వినియోగిస్తే జరిమానా విధించి దుకాన్ని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని, ప్లాస్టిక్ బ్యాగుల స్థానంలో జ్యూట్ బ్యాగులను, ఉపయోగించుకోవాలని, పేపర్ లేదా గుడ్డ, క్లాత్ బ్యాగులు, ప్యాకింగ్ మాత్రమే ఉపయోగించాలని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య భద్రత, జీవిత బీమా సదుపాయాన్ని కల్పించడం అభినందనీయం :భరత్ రెడ్డి

మలక్ పేట, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఆరోగ్య భద్రత, జీవిత బీమా సదుపాయాన్ని కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షుడు మారం భారత్ రెడ్డి, సెక్రటరీ జనరల్ చోళ ఓం ప్రకాష్ యాదవ్ లు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సలీం నగర్ లోని కార్యాలయంలో మంగళవారం జరిగిన కోర్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. పెన్షనర్స్, ఉద్యోగులు ప్రమాదంలో మరణిస్తే రూ. 1.25 కోట్లు , సహజ మరణం పొందితే పది లక్షలు ఇచ్చేందుకు అంగీకరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దీనివలన 17.7 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పెన్షనర్స్ కు తగిన ప్రాధాన్యత కల్పించి నగదు రహిత చికిత్స త్వరితగతిన అమలయ్యేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రసాద్ రావు , కృష్ణమూర్తి , మదన్మోహన్ రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవాలి : ట్రాఫిక్ ఏసిపి చంద్రకుమార్

మలక్ పేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:
వాహనదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవాలని చాంద్రాయణగుట్ట జోన్ ట్రాఫిక్ ఏసిపి వి.చంద్రకుమార్ పేర్కొన్నారు. మలక్ పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో దిల్ షుక్ నగర్‌లో వాహనదారులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ, నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ చంద్రకుమార్ మాట్లాడుతూ రోడ్డు పై మన భద్రతతో పాటు ఇతరుల భద్రత కోసం ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటించాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. హెల్మెట్ , సీట్ బెల్ట్ వాడకం, జీబ్రా క్రాసింగ్ ల వినియోగం యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ట్రాఫిక్ నియమ, నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు రైడర్, పిలియన్ రైడర్ హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. ఇన్ స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా విలువైన మానవ

ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసిపి చంద్రకుమార్, చిత్రంలో మలక్ పేట ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు

ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, రెడ్ సిగ్నల్ జంపింగ్, అతి వేగం, ట్రిపుల్ రైడింగ్ వలన కలిగే ప్రమాదాల గురించి, పాదచారులు జీబ్రా లైన్స్ ఉపయోగించడం వలన కలిగే లాభాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మలక్ పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐలు రాము, వినోద్ కుమార్,నర్మద సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో కోహెడ పండ్ల మార్కెట్ నిర్మాణానికి మంత్రి మండలి ఆమోదం

అబ్దుల్లాపూర్మెట్ 24, ఫిబ్రవరి, ప్రభాతవార్త :
నగర శివారులోని కోహెడ ప్రాంతంలో అంతర్జాతీయ మార్కెట్ నిర్మాణానికి తెలంగాణ మంత్రి మండలి ఆమోదం తెలపడంతో గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి పాలకవర్గ సభ్యులతో కలిసి సీఎం చిత్రపటానికి వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కోహెడ ప్రాంతంలో సర్వే నంబర్ 167 లో రాష్ట్ర ప్రభుత్వం 239 ఎకరాలు పండ్ల మార్కెట్ నిర్మాణానికి అధికారికంగా ప్రభుత్వం కేటాయించి ఆమోదం తెలపడం శుభపరిణామంఅన్నారు. మరోసారి రైతుల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం నిలిచిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా రైతులు,వర్తకులు నష్టపోయారని చెప్పారు. రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. రైతు బాంధవుడిగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు పేరు తెచ్చుకున్నారని తెలిపారు. వీలైనంత త్వరలో శంకుస్థాపన చేపడతామని అన్నారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి

సీఎం చిత్రపటానికి అభిషేకం చేస్తున్న దృశ్యం

విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి,ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి,అధికారులకు అందరికీ పాలకవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దిబీ,బాస్కర చారి,పాలకవర్గం సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి,దోమలపల్లి అంజయ్య,లక్ష్మి,బండి మధుసూదన్ రావు,గణేశ్ నాయక్,మచ్చెందర్ రెడ్డి, నర్సింహా,వెంకటేశ్వర్లు గుప్తా,ఇబ్రహీం,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి లి,శ్రీనివాస్,మరియు అధికారులు ,రైతులు,సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లెలగూడ, మీర్‌పేట్‌లలో టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ పర్యటన

సమస్యలు తీర్చి అభివృద్ధి చేయాలని కోరిన నేతలు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని మీర్‌పేట్, ప్రశాంతిహిల్స్ డివిజన్లలో మంగళవారం టియుఎఫ్ఐడిసి (తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి పర్యటించారు. స్థానిక జిల్లెలగూడ, మీర్‌పేట్‌లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కాలనీ సంక్షేమ సంఘాలు తమ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారం, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఇటీవల చల్లా నర్సింహారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేయడంతో స్పందించిన ఆయన మంగళవారం జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ, బడంగ్‌పేట్ సర్కిల్ డిఇఇ వెంకన్న, పలువురు అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. ఇందులో భాగంగా జిల్లెలగూడ సాయినగర్‌లో అభివృద్ధికి నోచని స్మశానవాటికను పరిశీలించారు. ఈ సందర్భంగా దహనవాటికను తన సోదరులతో కలిసి స్వంత డబ్బులతో నిర్మించిన జిల్లెలగూడ మాజీ ఎంపిటిసి సిద్దాల దశరథ స్థానిక సమస్యలను ఛైర్మన్ నర్సింహారెడ్డి, జోనల్ కమీషనర్ చంద్రకళకు వివరించారు. ఈ మేరకు స్మశానవాటికలో అదనంగా మరో దహన వాటికను ఇక్కడికి వచ్చే వారి సౌకర్యార్థం స్నానాల గదుల ను నిర్మించి బోరు ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా స్మశానవాటిక చుట్టూ ప్రహరీగోడను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. చందన చెరువును పరిశీలించగా జిల్లెలగూడ మాజీ కార్పొరేటర్ చల్లా కవితా బాల్‌రెడ్డి, సిద్దాల మౌనిక శ్రీశైలం

టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళకు జిల్లెలగూడ సాయినగర్ కాలనీ సమస్యలు వివరిస్తున్న సిద్దాల దశరథ

లు చెరువులో పెరిగి స్థానికంగా ఇబ్బందికంగా ఉన్న గుర్రపు డెక్క ఆకును తొలగించాలని కోరారు. మీర్‌పేట్ మంత్రాల చెరువును పరిశీలించిన చల్లాకు, జోనల్ కమీషనర్‌కు స్థానిక మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్ రజకుల సమస్యలను దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా దోభీఘాట్లను నిర్మించాలని కోరారు. అనంతరం ప్రశాంతిహిల్స్ డివిజన్‌లోని నందిహిల్స్, ప్రశాంతిహిల్స్, విక్రంపురి తదితర కాలనీల్లో రోడ్లు, పార్కుల అభివృద్ధి విషయమై మాజీ కార్పొరేటర్ ముద్దా పవన్ తదితరులు చల్లా నర్సింహారెడ్డి, జోనల్ కమీషనర్ చంద్రకళ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ టెంపుల్ మాజీ డైరెక్టర్, డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు ఎరుకల వెంకటేశ్‌గౌడ్, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు గంగమ్మ, పార్టీ నాయకులు సురేందర్‌రెడ్డి, ఎరుకల మురళి గౌడ్, పరశురామ్, సైదులు, పుష్పమ్మ, సిద్దాల జగదీశ్, ఎరుకల మురళిలతో పాటు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డి.కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలను దొంగిలించిన ఇద్దరు నిందితుల అరెస్టు

-రూ.2.50 లక్షల విలువగల 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

మలక్ పేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:
ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను మలక్ పేట పోలీసులు అరెస్ట్ చేసి రూ.2.50 లక్షల విలువ చేసే 12 బైకులు స్వాధీనం చేసుకున్నారు. మలక్ పేట పీఎస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మలక్ పేట ఏసీపీ సుబ్బిరామిరెడ్డి, ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్ తో కలిసి వివరాలు వెల్లడించారు. వెస్ట్ గోదావరి జిల్లాకు చెందిన వీర వెంకట సత్యనారాయణ(32), అంబర్ పేట కు చెందిన (33)సయ్యద్ అన్వర్ లు వివిధ ప్రాంతాల్లో బైక్‌లను చోరీ చేసి తప్పించుకొని తిరగ సాగారు. కాగా జనవరి 7వ తేదీన ముసారాంబాగ్ మెట్రో స్టేషన్ వద్ద పార్కింగ్ చేసిన గ్లామర్ ద్విచక్ర వాహనం కనిపించక పోవడంతో మహ్మద్ యాసిన్ షరిఫ్ మలక్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ముసారాంబాగ్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీలు చేస్తుండగా గ్లామర్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న తుము వీర వెంకట సత్యనారాయణను అదుపులోకి తీసుకొని విచారించారు. అంబర్ పేట కు చెందిన సయ్యద్ అన్వర్ తో కలిసి దోంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పడంతో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసారు. నిందితులు దోంగలించిన ద్విచక్ర వాహనాలను నాగోల్ వద్ద ఉంచడంతో సుమారు రెండున్నర లక్షల రూపాయల విలువైన 12 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డుప్లికెట్ కీని ఉపయోగించి మెట్రో స్టేషన్ వద్ద పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దోంగలించేవారని

దొంగతనం చేసిన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసిన ఎసీపి సుబ్బరామిరెడ్డి, ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్ ఎస్ఐ లు సంజీవరెడ్డి తదితరులు

వివరించారు. అరెస్ట్ చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ సుబ్బరామిరెడ్డి తెలిపారు. న్నిదుతుడు వీర వెంకట సత్యనారాయణ పై మలక్ పేట, సరూర్ నగర్ ,చైతన్య పురి, ఉప్పల్ పీఎస్ పరిధిలో 12 కేసులు నమోదైనట్లు తెలిపారు. పేకాట,విలాసవంతమైన జీవితానికి బానిసైన నిందితులు బైక్ చోరీలకు పాల్పడుతున్నారని వివరించారు. చార్మినార్ జోన్ డిసిపి కరె కిరణ్ ప్రభాకర్, అడిషనల్ డిసిసి మాజీద్ ల పర్యవేక్షణలో మలక్ పేట ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్, కిరణ్ లాల్, సిబ్బంది తదితరులు కేసును విజయవంతంగా ఛేదించారని, వారిని ఉన్నతాధికారులు అభినందించారని, రివార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలు తమ వాహనాలను భద్రంగా పార్క్ చేయాలని, అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏసీపీ సుబ్బరామిరెడ్డి ఇన్ స్పెక్టర్ పిడమర్తి నరేష్ లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు సంజీవరెడ్డి, కిరణ్ లాల్,తేజ నాయక్, జాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్గానగర్, శ్రీనిధి కాలనీలోని సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

సైదాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: చంపాపేట డివిజన్ పరిధిలోని దుర్గానగర్, శ్రీనిధి కాలనీవాసులు తమ కాలనీల్లోని పలు సమస్యల గురించి మంగళవారం ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసారు. దుర్గానగర్‌లోని హనుమాన్ దేవాలయం వద్ద గతంలో 8 ఇంచుల యుజిడి మంజూరు అయిందని, అయితే ప్రస్తుత అవసరాలకు తగ్గట్లుగా ఒక ఫీట్ యుజిడిని మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. రెండు కాలనీలో మధ్యలో నూతన రోడ్డు మంజూరు అయిందని, అయితే అక్కడ డ్రైనేజి సమస్యలు ఉన్నాయని ముందుగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అదే రోడ్డులో 60 ఫీట్ల నూతన వాటర్‌లైన్స్ మంజూరు చేయాలని, రోడ్డు మధ్యలో ఉన్న కరెంటు స్థంబాలను పక్కకు మార్చాలని కాలనీవాసులు కోరారు. దుర్గానగర్ ప్రధాన ద్వారం వద్ద ఉపయోగంలో లేని రెండు స్థంబాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రెండు కాలనీలలో అధికారులు పర్యటించి ఆయా సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని, నివేదికను తనకు అందజేయాలని సూచించారు. త్వరలోనే పనులు



సమస్యలను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి వివరిస్తున్న దుర్గానగర్ కాలనీ అధ్యక్షుడు జగన్నాథ్‌రెడ్డి

ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కార్తీక్, రమ్యభారతి, పర్వతాలు, సురేష్, బిఆర్ఎస్ నాయకులు గండికోట శ్రీనాథ్, ఉమా మహేశ్వర్, దుర్గానగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంగ జగన్నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బూరం వెంకటేష్, కోశాధికారి కిరణ్ కుమార్ గుప్తా, అసోసియేట్ అధ్యక్షుడు పి.వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు సందీప్ కుమార్, రామకృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

సిసి కెమేరా వంద మంది పోలీసులతో సమానం
- నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్

సిసి కెమరాలను అందజేస్తున్న కాలనీ అధ్యక్షుడు శ్రీకరం శ్రీనివాస్ మాల్యాద్రి

సైదాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: డొనేట్ ఏ కెమరా పథకంలో భాగంగా సైదాబాద్ డివిజన్ కరణ్‌బాగ్ కాలనీ సంక్షేమ సంఘం తరపున 32 హై డెఫినిషన్ సిసిటివి కెమరాలను నగర పోలీసులకు అందజేశారు. కరణ్‌బాగ్ కాలనీ అధ్యక్షుడు శ్రీకరం శ్రీనివాస్ మల్యాద్రి, కార్యదర్శి సుదర్శన్ లు నగర పోలీస్ కమీషనర్ సజ్జనార్‌కు సిసికెమరాలను అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ సజ్జనార్ మాట్లాడుతూ ఒక్క సిసి కెమరా వంద పోలీసుల పనిని నిర్వర్తిస్తుందని, నిరంతర నిఘా ఉంచుతుందన్నారు. నగర భద్రత మిషన్‌లో నగర పౌరులు, కార్పొరేటర్ సంస్థలు చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో సిసి కెమరాలను విరాళంగా అందించి, నగర భద్రతను మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ జోన్ డిసిపి కె.కిరణ్ ప్రభాకర్, ఎస్ఎంఐటి డిసిపి సిహెచ్.రూపేష్, సైదాబాద్ ఎసిపి వెంకట్‌రెడ్డి, సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ చంద్ర మోహన్, ఐటి సెల్ ఇన్‌స్పెక్టర్ రమేష్, కాలనీవాసులు జి. రవిచంద్ర యాదవ్, వేణుగోపాల్‌రావు, త్రిమూర్తులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ నూతన కమిటీ సత్కారం

కృష్ణమూర్తిని సన్మానిస్తున్న ఉపేందర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఆర్కేపురం డివిజన్ హరిపురికాలనీ సీనియర్ సిటిజన్స్ నూతన సంక్షేమ సంఘం సబ్యులు అభివృద్ధిలో భాగస్వాములై సలహాలు సూచనలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిలుక మధురఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. హరిపురికాలనీ వాసులు వయోవృద్ధుల నూతన సంక్షేమ సంఘం(సీనియర్ సిటిజన్స్) నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా వారిని ఉపేందర్‌రెడ్డి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అధ్యక్షులు ఆకుల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి మేక కృష్ణరావు, ఉపాధ్యక్షులు శ్రీధర్‌రావు, యాదగిరి, సబ్యులు సత్తిరెడ్డి, కర్నాటి శ్రీనివాస్ ఎన్నికైన వారిని కాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పగడాల ఏల్లన్న, వెంకటరమణరెడ్డి(రాజు), రఘువర్ధన్‌రెడ్డి, శేఖర్, వాసుదేవుల నగేష్ పాల్గొన్నారు.

రేపు శ్రీసాయినామ శతకోటి మహా యజ్ఞం ముగింపు

సమావేశంలో మాట్లాడుతున్న శ్యామ్‌కుమార్

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: శ్రీసాయినామ శతకోటి (100) కోట్ల మహా యజ్ఞం ముగింపు ఉత్సవాలను ఈనెల 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు శ్రీ శిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ శ్యామ్‌కుమార్ తెలిపారు. మంగళవారం దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 సెప్టెంబర్ 22న శ్రీసాయినామ శతకోటి జప మహా యజ్ఞం ప్రపంచంలో ఉన్న సాయిభక్తుల భాగస్వామ్యంతో ప్రారంభమైందన్నారు. గురువారం నిర్వహించే ముగింపు ఉత్సవాలకు సాయిభక్తులు వేలాదిగా తరలి వచ్చి బాబాకృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో దేవాలయం ప్రతినిధులు గుండా మల్లయ్యగుప్తా, ఊర నరసింహగుప్తా, బి.కిరణ్, కె.రాజశేఖర్, శ్యామల రావు, వీరప్ప, పద్మాకర్ఆత్రేయ పాల్గొన్నారు.

దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ వర్క్‌షాప్

పాల్గొన్న బిజెపి డివిజన్ అధ్యక్షుడు మార్నెని పణీందర్ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మహా ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బిజెపి కమిటి ఆదేశాల మేరకు మేడ్చల్ అర్బన్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మల్కాజిగిరి రాష్ట్ర సంఘటన్ మంత్రి చంద్రశేఖర్‌జీ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మహా ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలి